నమస్తే తెలంగాణ

# మలేరియా నిర్మూలనకు కృషి చేద్దాం

- జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్
- పీహెచ్‌సీల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి నర్సింహ, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్ నారాయణస్వామి, పర్యవేక్షణాధికారి కేశవులు, సిబ్బంది ఉన్నారు.

**కొల్లాపూర్‌లో..**

కొల్లాపూర్, ఏప్రిల్ 25: మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పీహెచ్‌సీ వైద్యులు చంద్రశేఖర్, ఎస్కే లాల్, షహీద్ పిలుపు నిచ్చారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రామ్మోహన్, ఎంపీహెచ్‌ఈవో రమేశ్, హెల్త్ అసిస్టెంట్లు ప్రభాకర్, రహీం,ఆశకార్యకర్తలు ఉన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో..**

కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని గురువారం ప్రిన్సిపాల్ ఈ రామరాజుయాదవ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధిని నిర్మూలించడంలో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మలేరియా వ్యాధి ప్రభావంతో కలిగే ప్రాణాంతక హాని గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కురుమయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎంఎన్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

**అచ్చంపేటలో..**

అచ్చంపేట, ఏప్రిల్ 25 : ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉప్పునుంతల మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి బిక్కులాల్, పీహెచ్‌ఎన్ జోన్స్, హెల్త్ అసిస్టెంట్స్ జగదీశ్, రమేశ్, సీనయ్య, ఏఎన్‌ఎంలు సావిత్రి, నిర్మల, మంజుల, ఉమా, మల్లీశ్వరి, వీణ, సరిత, దేవికాబాయి పాల్గొన్నారు.

**వంగూరులో..**

వంగూరు, ఏప్రిల్ 25 : మండల కేంద్రంలో మండల వైద్య శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శృతి, సీహెచ్‌వో సుధాకర్, హెల్త్‌సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

26/04/2024 | Nagarkurnool | Page : 2
Source : https://epaper.ntnews.com/

జనం న్యూస్
epaper.janamnews.co
26 Apr 2024 - 01-images-11 (2)

# కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రపంచ మలేరియా దినోత్సవం.....








జనం న్యూస్, ఏప్రిల్ 26 : ఈరోజు కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ అధ్యక్షతన జంతుశాస్రం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 వ తేది నాడు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.మలేరియా వ్యాధినీ నిర్మూలించడం కోసం ప్రజలకు అవగాహనా కల్పించడం వలన వ్యాధి భారీన పడకుండా కాపాడవచ్చు అని అయన అన్నారు.. మలేరియా వ్యాధి మానవులకు ప్లాస్మోడియా పరన్నా జీవి వలన కలుగుతుందనీ ఇది కలిగిన వ్యాధి గ్రస్థ మానవుల రక్తని ఆడ ఏనాఫిలిస్ దోమ కుట్టి పీల్చుకొని మరొక ఆరోగ్యం వంతమైన వ్యక్తులను కుట్టినప్పుడు వారి రక్తం లో చేరి కాలేయ రక్తం నాళల పై పడి దాడి చేసి మానవునికి చలి తో కూడిన జ్వరం రక్తహీనత కల్గిస్తుంది ఈ వ్యాధి దోమల వల్ల వ్యాపిస్తుంది కావున మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని పరిశుభ్రమైన పరిసరాలలో నీటి నిల్వ ఉండకుండా దోమల నిల్వను నివారించాలని ఇంటి ఆవరణలో చెత్త చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని దోమల నిలవకుండా నివారించడం వల్ల మలేరియాను నివారించవచ్చని ఆయన అన్నారు.దోమలను నివారించడం కోసం ఇంటిలో కిటికీలకు తెరలను వాడటం పండు మానవులు పండుకునేటప్పుడు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడడం వలన మలేరియా వ్యాధిని అరికట్టవచ్చని ఆయన తెలియజేశారు.మనమంతా ప్రజలకు మల్యాలయ వ్యాధి నివారించడం కోసం అవగాహన కల్పించవలసిందిగా విద్యార్థులను కోరారు మనమందరము మలేరియా వ్యాధి రహిత ప్రపంచమును నిర్మించడం లో తమ వంతు పాత్రను పోషించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జంతు శాస్త్ర అధ్యాపకులు ఎం కురుమయ్య మాట్లాడుతూ మళ్లీ అడిగా వ్యాధి అనేది ప్లాస్మోడియా అనే ఫొటోజోవా పరానాజీవి ఆడ ఎనాఫీలీస్ దోమల వల్ల ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుంది.. మానవుని కాలేయ కణాలపై తర్వాత రక్తనాళాలపై దాడి చేసి రక్తనాళాలలోని హిమోగ్లోబిన్ విచ్చినం చేసి గ్లోబిన్ ను ఆహారంగా తీసుకొని హిమ్ ను హిమోజయిన్ అనే విష పదార్థాన్ని విడుదల చేసి ప్రతి 24గంటలకు ఒకసారి చలి జ్వరం తలనొప్పి వాంతులను రక్తహీనతను కలిగిస్తుంది ఇది ప్రాణాంతకమైన వ్యాధి కానీ క్వినైన్ క్లోరోక్విన్ అనే మందులతో నయం చేయం చేసి నిర్మూలించవచ్చని ఆయన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వెస్

మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

... గురువారం పాత డిఎంహెచ్ఓ ఆఫీస్ నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ పలు నినాదాలతో పాత బస్టాండ్ వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు అందరూ కూడా కృషి చేయాలని, అన్ని గ్రామాల యందు, పట్టణాల యందు నీటి నిల్వలు ఉండకుండా ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరూ డ్రైడే ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆశా కార్యకర్తల




... యణ, వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్... తిరుపతయ్య ఎఎన్ఎంలు వెంకటమ్మ, జయశ్రీ, ...నిక, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ రూరల్...

మలేరియాని అరికట్టేందుకు ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో మలేరియా నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు తన చుట్టూ ఉండే పరిసరాలను అదే విధంగా ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిసరాల చుట్టూ నీరు నిలువకుండా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల వృద్ధిని అరికట్టవచ్చాన్నారు. ప్రతి ఒక్కరు మలేరియా రహిత ప్రపంచాన్ని నిర్మించడంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన న్యూస్

epaper.janamnews.co
26 Apr 2024 - 01-images-11 (2)

# కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రపంచ మలేరియా దినోత్సవం.....








జనం న్యూస్

epaper.janamnews.co
21 Apr 2024 - 01-images-6 (12)

# కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల

## -విజ్ఞాన క్షేత్ర పరిశీలన








జనం న్యూస్ ఏప్రిల్ 21 (పెంట్లవెల్లి):- శనివారం ప్రభుత్వం కళాశాల విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్  రామరాజు యాదవ్ అధ్యక్షతన మరియు అనుమతితో విజ్ఞాన క్షేత్ర పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ శ్రీశైలం డ్యాం పడమర విభాగాన్ని సందర్శించడం జరిగింది. ఇక్కడ తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ శ్రీశైలం డ్యామ్ చీఫ్ ఇంజనీరింగ్ వాళ్లు విద్యుత్ ఉత్పత్తి కొరకు, డ్యామ్ నుంచి నీటిని పంపించి టర్బైన్లను తిప్పుతూ విద్యుత్ను ఉత్పత్తి చేసి నిలువ చేసి, పంపిణీ చేసే విధానాలను మరియు విద్యుత్ మిషన్స్ పనితీరును విద్యుత్ ఉత్పత్తి మొత్తం సామర్థ్యాన్ని మెగావాట్లలో లెక్కల్లో విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించడం జరిగినది అని , అదేవిధంగా విద్యార్థులు విద్యుత్ మిషన్స్ పనితీరును పరికరాలను ప్రత్యక్షంగా చూసి ఎంతో అనుభూతితో అవగాహన చేసుకోవడం జరిగినది విద్యార్థులు తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎంఎస్ ఉదయ్ కుమార్ , అధ్యాపకులు డాక్టర్ సి రమేష్ కుమార్ స్వామి, సాగర్ శివుడు, అనిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.